

తప్పు చేయను



- అంతకంటే ఓడిపోవడానికే ఇష్టపడతాను
- ఎప్పుడూ అధికార దుర్వినియోగానికి పాల్పడలేదు
- రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

తాను తప్పు చేయనని, అంతకంటే ఓడిపోవడానికే ఇష్టపడతానని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. నగరంలోని బాదుర్లపేట సచివాలయం పరిధిలో శుక్రవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తానెప్పుడూ అధికార దుర్వినియోగానికి పాల్పడలేదన్నారు. ఓడిపోతే ఓడిపోతాను గానీ ఆ పని ఎప్పుడూ చేయనని చెప్పారు. నగరంలో 80 అడుగుల రహదారిని తానే అభివృద్ధి చేయించానని, అక్కడ తనకు సెంటు భూమి అయినా ఉందా అని ప్రశ్నించారు. విశాఖ భూముల విషయంలో ప్రతిపక్షాలు, వాటి అనుకూల మీడియా తనపై విష ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. ప్రజలు ఓట్లు వేస్తేనే తమ ప్రభుత్వం ఏర్పడిందని, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేశామా? లేదా? అన్నదే ముఖ్యమన్నారు. అందులో భాగంగానే గడప గడపకు కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అమలు చేస్తున్న పథకాల్లో లోపాలు, తప్పులు ఉన్నాయని ప్రజలు చెప్తే సరిదిద్దుకుంటామన్నారు. రోడ్లు బాగాలేకపోతే తన దృష్టికి తీసుకొస్తే బాగు చేయిస్తానని చెప్పారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, కళింగ వైశ్య, తూర్పు కాపు కార్పొరేషన్ల చైర్మన్లు అంధవరపు సూరిబాబు, మామిడి శ్రీకాంత్, మండవిల్లి రవి, చల్లా శ్రీనివాసరావు, పైడి మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మారిన మెనూ

ప్రభుత్వ పాఠశాలల్లో ఈనెల 21 నుంచి కొత్త మెనూ అమలు కానుంది. సోమవారం నుంచి శనివారం వరకు ఏయే రకాల వంటకాలు వడ్డించాలో ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. వాటిని తయారు చేసే విధానం కూడా అందులో పొందుపరిచింది. ఆ మెనూ చూసిన వంట కార్మికులు మాత్రం హడలెత్తిపోతున్నారు. ప్రస్తుతం వండి పెడుతున్న భోజన ఖర్చులకే వారు ఆపోసోపాలు పడుతున్నారు. కొత్త మెనూ అమలు చేయాలంటే తమ చేతి డబ్బులు పెట్టుకోవాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. మరోవైపు మధ్యాహ్న భోజనం మెనూను సోమవారం నుంచి అమలు చేయాలని ప్రధానోపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖాధికారులు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.

- మధ్యాహ్న భోజన వంటకాల్లో మార్పులు
- ఈనెల 21 నుంచి అమలు
- ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ
- ఖర్చుల పెరుగుదలపై వంట కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో 2,575 పాఠశాలల్లో 1,83,793 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తున్నారు. ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు విద్యార్థుల మధ్యాహ్న భోజనం ఖర్చును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తుండగా తొమ్మిది, పదో తరగతి విద్యార్థుల ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోంది. అక్టోబరు ఒకటో తేదీ నుంచి కొత్త మెనూ ఛార్జీలు అమలవుతున్నాయి. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ఒక్కో విద్యార్థికి మెనూ ఛార్జీల కింద రూ.5.88 ఇస్తున్నారు. వీటిలో కేంద్రం వాటా రూ.3.27 ఉండగా, రాష్ట్రం వాటా రూ.2.18 ఉంది. అదనపు మెనూ కోసం ఒక్కొక్కరికి 43 పైసలు ఇస్తున్నారు. ప్రాథమికోన్నత తరగతులకు ఒక్కో విద్యార్థికి రూ.8.57 మెనూ ఛార్జీల కింద అందిస్తున్నారు ఇందులో కేంద్రం వాటా రూ.4.90 కాగా, రాష్ట్రం వాటా రూ.3.27గా ఉంది. అదనపు మెనూ కోసం 40 పైసలు చెల్లిస్తున్నారు. తొమ్మిది, పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఒక్కొక్కరికి మెనూ ఛార్జీల కింద రూ.8.57 చెల్లిస్తున్నారు. ఒక్కో విద్యార్థికి 40 పైసలు చొప్పున అదనపు మెనూ కోసం ఇస్తున్నారు.

వంటమ్మలకు కష్టమే

అడ్డూ అదుపూ లేకుండా పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో పాత మెనూ ప్రకారం వండి పెట్టడానికే వంటమ్మలకు కష్టంగా మారింది. తాజాగా మార్చిన మెనూతో వారికి మరింత ఆర్థిక భారం కానుంది. మెస్ ఛార్జీలు చూస్తే స్వల్పంగానే పెరిగాయి. ఈ ఏడాది సెప్టెంబర్ వరకు ప్రాథమిక పాఠశాల్లో ఒక్కో విద్యార్థికి రూ.4.97 చెల్లించగా ఈ ఏడాది అక్టోబర్ ఒకటి తర్వాత దాన్ని రూ.5.88 చేశారు. కేవలం 91 పైసలు మాత్రమే పెరిగింది. అదేవిధంగా గతంలో ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఒక్కో విద్యార్థికి రూ.7.45 చెల్లించేవారు. ఇప్పుడు రూ.8.57 ఇస్తున్నారు. అంటే రూ.1.12 పెరిగింది. మెనూకు అవసరమైన బియ్యం, ఐదు కోడిగుడ్లు, చిక్కీలను ప్రభుత్వమే సరఫరా చేస్తోంది. వంటకు కావాల్సిన గ్యాస్, నూనె, చింతపండు, దినుసులు, కూరగాయలు, ఉల్లిపాయలు ఇలా అన్నింటినీ మధ్యాహ్న భోజన కార్మికులే సమకూర్చుకోవాల్సి ఉంటుంది. గ్యాస్‌తో పాటు నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు బాగా పెరిగిపోయాయి. విద్యార్థుల సంఖ్యను బట్టి నెలకు సగటున ఒక్కో పాఠశాలకు నాలుగు నుంచి ఏడు సిలిండర్లను వినియోగిస్తున్నారు. గతంలో ఇచ్చే రాయితీని ప్రభుత్వం ఎత్తేయడంతో మొత్తం ధర చెల్లించి తీసుకుంటున్నారు. కొత్త మెనూ తయారీకి గ్యాస్ వినియోగం, కూరగాయలు, దినుసుల ఖర్చు పెరిగే అవకాశం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో వంట కార్మికులు ఏవిధంగా నెట్టుకొస్తారో చూడాల్సి ఉంది.

మధ్యాహ్న భోజన మెనూలో మార్పులు ఇలా...

రోజు	ప్రస్తుత మెనూ	కొత్త మెనూ
సోమవారం	అన్నం, పప్పుచారు, కోడిగుడ్డు కూర, చిక్కి	హాట్ పొంగల్, ఉడికించిన కోడిగుడ్డు లేదా కూరగాయల పులావ్, కోడిగుడ్డు కూర, చిక్కి
మంగళవారం	చింతపండు లేదా నిమ్మకాయ పులిహోర, టమోటా పప్పు ఉడికించిన కోడి గుడ్డు	చింతపండు లేదా నిమ్మకాయ పులిహోర టమోటా పచ్చడి లేదా దొండకాయ పచ్చడి, ఉడికించిన కోడిగుడ్డు
బుధవారం	కూరగాయల అన్నం, బంగాళదుంప కుర్మా, ఉడికించిన కోడిగుడ్డు, చిక్కి	కూరగాయల అన్నం, బంగాళదుంప కుర్మా ఉడికించిన కోడిగుడ్డు, చిక్కి
గురువారం	కిచిడి, టమోటా పచ్చడి, ఉడికించిన కోడిగుడ్డు	సాంబార్ బాత్, ఉడికించిన కోడిగుడ్డు
శుక్రవారం	అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన కోడిగుడ్డు, చిక్కి	అన్నం ఆకుకూర పప్పు ఉడికించిన కోడిగుడ్డు, చిక్కి
శనివారం	అన్నం, సాంబారు, తీపి పొంగలి	ఆకుకూర అన్నం, పప్పుచారు, తీపి పొంగలి

కొత్త మెనూ అమలుకు ఆదేశాలు జారీ



జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజన పథకం మెనూలో ప్రభుత్వం కొత్తగా కొన్ని మార్పులు చేసింది. ఈనెల 21 నుంచి అమలు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందుకనుగుణంగా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో కొత్త మెనూ అమలు చేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించాం.

- జి.పగడాలమ్మ,
జిల్లా విద్యాశాఖాధికారి

ప్రజా గొంతుకనై పనిచేస్తా...

పరిచయ సభలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి రమాప్రభ



పరిచయ సభలో మాట్లాడుతున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి రమాప్రభ

ప్రజాశక్తి - బొబ్బిలి

ప్రజా గొంతుకనై ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, రైతాంగ, నిరుద్యోగ వాణిని చట్ట సభల్లో వినిపిస్తానని, వారి హక్కుల సాధనకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థి రమాప్రభ అన్నారు. రమాప్రభ పరిచయ సభ శుక్రవారం ఎన్‌జిఒ హోమ్‌లో యుటిఎఫ్ జిల్లా నాయకులు ప్రసన్నకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రమాప్రభ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ ఉద్యమాలకు అండగా ఉంటామన్నారు. పాదయాత్ర, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరితే నిర్బంధాలు విధించడం సరికాదన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే ఉత్తరాంధ్ర వెనుకబాటులో ఉందన్నారు. అన్ని వర్గాల సమస్యలపైనా క్షేత్ర స్థాయిలో అవగాహన ఉందని, తనను గెలిపిస్తే వాటి పరిష్కారానికి పని చేస్తామని తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధానకార్యదర్శి ఎ.అజశర్మ మాట్లాడుతూ చట్టసభల్లో ప్రజావాణి వినిపించే వారు లేరని, చట్టసభలలో ప్రజలు, నిరుద్యోగులు, కార్మికులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు, రైతాంగ సమస్యలు పరిష్కారానికి పని చేసే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి రమాప్రభను గెలిపించాలని కోరారు. పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రౌతు రామమూర్తి మాట్లాడుతూ ప్రస్తుత పాలకులు ఉద్యోగుల హక్కులపై దాడి చేస్తున్నారని, ఉద్యమ నేపథ్యం ఉన్న రమాప్రభను గెలిపించాలని కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నియంతృత్వ పాలనకు అడ్డుకట్ట వేయాలంటే పిడిఎఫ్ ఎమ్మెల్సీగా రమాప్రభను గెలిపించాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి రమప్రభకు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కర్రి సత్యనారాయణ, జన విజ్ఞాన వేదిక నాయకులు శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.శంకరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాము, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జిల్లా జడ్జి బాధ్యతల స్వీకరణ



జిల్లా జడ్జికి పుష్పగుచ్ఛం అందిస్తున్న న్యాయవాదులు

ప్రజాశక్తి-శ్రీకాకుళం అర్బన్

జిల్లా నూతన ప్రధాన న్యాయమూర్తిగా జునైద్ అహ్మద్ మౌలానా శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు జిల్లా జడ్జిగా పనిచేసిన గుత్తాల గోపి విశాఖపట్నం జిల్లా జడ్జిగా బదిలీపై వెళ్లారు. జునైద్ అహ్మద్ మౌలానా గతంలో గుంటూరు ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ కమ్ ప్రెసిడెంట్ అధికారి లేబర్ కోర్టులో విధులు నిర్వహించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఆయనకు ఎస్‌పి జి.ఆర్ రాధిక, బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి.ఫల్గుణరావు, జిల్లా ఫ్యామిలీ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాన కృష్ణచంద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఆయన్ను కలిసిన వారిలో ప్రభుత్వ న్యాయవాది పొన్నాడ వెంకటరమణ, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ కె.ఆఫీసునాయుడు, తంగి శివప్రసాదరావు, న్యాయమూర్తులు, న్యాయవాదులు ఉన్నారు.

తప్పుడు హాజరు చూపిస్తే ఉద్వాసన

- రోజుకు 75 వేల మందితో పనులు
- నాలుగు నెలల్లో జిల్లాకు రూ.500 కోట్లు : కలెక్టర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ఉపాధి పనులకు కొన్నిచోట్ల గ్రూపు సభ్యులు పూర్తిగా హాజరు కాకున్నా ఫీల్డ్ అసిస్టెంట్లు మస్తరు వేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అటువంటి వారిని విధుల నుంచి తొలగిస్తామని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ హెచ్చరించారు. ఉపాధి హామీపై సంబంధిత జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులతో కలెక్టరేట్ నుంచి శుక్రవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పనులకు కొరత లేకున్నా నాలుగు రోజులుగా ఆశించినంత స్థాయిలో పనులు జరగడం లేదని, తద్వారా లేబర్ కాంపోనెంటుతో పాటు మెటీరియల్ కాంపోనెంట్‌నూ కోల్పోతున్నామని తెలిపారు. గురువారం జిల్లావ్యాప్తంగా కేవలం 13వేల మంది మాత్రమే పనులకు హాజరయ్యారని తెలిపారు. దీనివల్ల లేబర్ కాంపోనెంట్, 40 శాతం మెటీరియల్ కాంపోనెంట్‌ను నష్టపోతున్నట్లు చెప్పారు.

ఇకపై రోజుకు కనీసం 75వేల మందితో పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సగటు కూలి రూ.175 ఉందని, కేంద్ర ప్రభుత్వం రూ.257 వరకు మంజూరు చేస్తుందన్నారు. లక్ష మంది రోజుకు రూ.250 సగటు వేతనం ఇవ్వడం ద్వారా రోజుకు రూ.2.50 కోట్లు వస్తుందని, నెలకు రూ.75 కోట్లు చొప్పున వచ్చే నాలుగు నెలల్లో రూ.300 కోట్లు జిల్లాకు వస్తాయన్నారు. మెటీరియల్ కాంపోనెంట్ కింద మరో రూ.230 కోట్ల వరకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. టెలీ కాన్ఫరెన్స్‌లో డ్వామా పీడీ జి.వి చిట్టిరాజు, జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, జెడ్‌పి సిఇఒ ఆర్.వెంకట్రామన్, ఎంపిడిఒలు, ఇఒలు, ఎపిఒలు, ఇంజినీరింగ్, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌జిఒ ఐదు తాలూకా యూనిట్లు ఏకగ్రీవం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఎన్‌జిఒ అసోసియేషన్ తాలూకా యూనిట్లకు ఎన్నికల ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. 13 యూనిట్లకు మూడు విడతల్లో నామినేషన్ల స్వీకరణ, రెండు విడతల్లో పోలింగ్ ప్రక్రియను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. తొలివిడతలో పాతపట్నం, కొత్తూరు, పాలకొండ, హిరమండలం, ఆమదాలవలస యూనిట్లకు నామినేషన్ల ప్రక్రియను చేపట్టారు. ఐదు చోట్లా కార్యవర్గంలోని 11 పోస్టులకు సింగిల్ నామినేషన్ దాఖలు కావడంతో ఎన్నికలు ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర సహాధ్యక్షులు చౌదరి పురుషోత్తం నాయుడు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హనుమంతు సాయిరాం, చల్లా శ్రీనివాసరావు, సంఘ ప్రతినిధులు జానకిరావు, ఆర్.వేణుగోపాల్ నూతన కార్యవర్గాలను అభినందించారు. సంఘ రాష్ట్ర సహాధ్యక్షులు చౌదరి పురుషోత్తంనాయుడు మాట్లాడుతూ ఏడు దశాబ్దాలుగా రాజకీయాలకు అతీతంగా ఉద్యోగుల సంక్షేమానికి, ప్రయోజనాలకు ఎన్‌జిఒ అసోసియేషన్ కృషి చేస్తోందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సమస్యల పరిష్కారానికి ఉద్యోగులు సంఘటితంగా ముందుకు వెళ్లాల్సి ఉందన్నారు. ఎన్నికల అధికారులుగా కె.జయరావు, ఎ.జె.ఎం రాధాకృష్ణ, బి.శ్రీనివాసరావు, బి.భాస్కర్ ప్రసాద్, డి.రాజ్ కుమార్ వ్యవహరించారు.

రూ.404 కోట్లతో నాడు-నేడు పనులు

ప్రజాశక్తి - పలాస

జిల్లాలో రూ.404 కోట్లతో 1058 ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు పనులు చేపడుతున్నామని సమగ్ర శిక్ష జిల్లా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ రోణంకి జయప్రకాష్ తెలిపారు. స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో సిఆర్‌పిలతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. 38 జూనియర్ కళాశాలల్లో రూ.28.46 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల నాడు-నేడు పనులకు సంబంధించి ఇప్పటివరకు 27 శాతం బిల్లులు చెల్లించినట్లు తెలిపారు. పలాస మండలంలో 46 ప్రభుత్వ పాఠశాలలకు రూ.7.86 కోట్లు మంజూరు చేశామన్నారు. అదనపు తరగతి గదులు, ప్రహరీలు, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు తదితర మరమ్మతు పనులు చేపడుతున్నట్లు చెప్పారు. మార్చి 31 నాటికి పనులు పూర్తి చేసి పాఠశాలలకు అప్పగించనున్నట్లు తెలిపారు. సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి సిహెచ్.శ్రీనివాసరావు, కాశీబుగ్గ హెచ్‌ఎం వై.చిన్నంనాయుడు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ పి.బాలరాజు, శివకుమార్, సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

పిఎంజికెఎవై బియ్యం పంపిణీ భేష్

కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ కార్యదర్శి అరుణ్ కుమార్ సైగల్



ప్రజా పంపిణీ దుకాణాలను పరిశీలిస్తున్న అరుణ్ కుమార్ సైగల్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన (పిఎంజికెఎవై) పథకం ద్వారా అందిస్తున్న బియ్యం పంపిణీ జిల్లాలో బాగా అమలవుతోందని కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ కార్యదర్శి అరుణ్ కుమార్ సైగల్ కితాబిచ్చారు. జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ తీరుతెన్నులను పరిశీలించేందుకు శుక్రవారం జిల్లాలో పర్యటించారు. అరసవల్లిలోని జిల్లా సహకార మార్కెటింగ్ సంస్థలోని మండల నిత్యావసర సరుకుల గిడ్డంగితో పాటు పలు గోదాములను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పిఎంజికెఎవై పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ పథకం ద్వారా ఎఫ్‌సిఐ నుంచి సేకరించిన నాన్ సార్టెక్స్, నాన్ సన్న బియ్యాన్ని జాతీయ ఆహార భద్రతా పథకం కింద కార్డుదారులకు ప్రతి వ్యక్తికి 5 కిలోలను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. మండల నిత్యావసర సరుకుల గిడ్డంగుల నుంచి డీలర్లు సేకరించిన నిత్యావసర సరుకుల తూకాల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, అప్పుడే కార్డుదారులకు సరైన తూకంతో అందించేందుకు వీలు కలుగుతుందని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి డి.వి రమణ, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పి.జయంతి, తహశీల్దార్ ఎన్.వెంకటరావు, డిసిఎంఎస్ మేనేజర్ పి.లక్ష్మణరావు, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ జగ్గునాయుడు, ఎఫ్‌పి షాప్ డీలర్ నాగరాజు, ఎంఎల్ఎసి ఇన్‌ఛార్జి గోపాల్, డిసిఎంఎస్ డీలర్ల సంఘం అధ్యక్షులు ఎం.ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

అరసవల్లి సందర్శన

అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని అరుణ్ కుమార్ సైగల్ దర్శించుకున్నారు. స్వామి వారికి నిర్వహించే పలు సేవల్లో పాల్గొన్న అనంతరం ఆయనకు ఆలయ ప్రాంగణంలోని అనివెట్టి మండపంలో ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ శేష వస్త్రాన్ని, ఇఒ వి.హరి సూర్యప్రకాష్ స్వామి వారి జ్ఞాపికను అందజేశారు.

లాభసాటి పంటలపై దృష్టి



పోస్టర్‌ను విడుదల చేస్తున్న కృష్ణదాస్, కలెక్టర్ తదితరులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు ఇచ్చిన సలహాలు, సూచనలతో జిల్లాలోని రైతులు లాభసాటి పంటలపై దృష్టిసారించాలని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ఎప్పటికప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని యాంత్రీకరణ దిశగా రైతులు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యాన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కేవలం వరి పంటల వైపే మొగ్గు చూపకుండా తక్కువ నీటి సాంద్రతతో పండే పంటలపై దృష్టిసారించాలన్నారు. మొక్కజొన్న, రాగులు, వేరుశనగ, అపరాలను సాగు చేయడం ద్వారా అధిక దిగుబడులను పొందడమే కాకుండా లాభసాటిగా ఉంటుందని సూచించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రారంభం కానుందని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తెలిపారు. రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసే సమయంలో అవసరమైన గన్ని బ్యాగులు, హమాలీలు, రవాణా ఏర్పాట్లలో ఎటువంటి లోటుపాట్లు ఉండరాదన్నారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయించే పూర్తి బాధ్యతను గ్రామ సహాయకులు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి రైతు భరోసా కేంద్రంలో గన్ని బ్యాగులు, రవాణా, హమాలీల వివరాలు, ఫోన్ నంబర్లు ఉండాలన్నారు. జిల్లావ్యాప్తంగా 371 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ తెలిపారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శిమ్మ నేతాజీ, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పి.జయంతి, వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు కె.శ్రీధర్ గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను సభ్యులకు వివరించారు. అనంతరం అధిక దిగుబడి పంటలకు చెందిన కరపత్రాన్ని విడుదల చేశారు. సమావేశంలో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి, వంశధార ఎస్ఇ డోల తిరుమలరావు, డిసిసిబి చైర్మన్ కె.రాజేశ్వరరావు, రాష్ట్ర వ్యవసాయ మిషన్ సభ్యులు గొండు రఘురాం, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ పి.బాలకృష్ణ, కృషి విజ్ఞాన కేంద్రం, రాగోలు వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు పి.ఎస్ సత్యనారాయణ, సిహెచ్.బాలకృష్ణ, కిరణ్ కుమార్, కె.భాగ్యలక్ష్మి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పి.జయంతి, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు వాసు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ధాన్యం కొనుగోలులో రైతులకు మద్దతు ధర లభించేలా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు ఇన్‌ఛార్జీలతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గోనె సంచులు, హమాలీ, రవాణా ఖర్చులు రైతులే చెల్లిస్తే కనీస మద్దతు ధరతో పాటు ఆ మొత్తాన్నీ రైతుల ఖాతాల్లో జమ చేస్తామని రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైతుల కళ్లం వద్దకు వెళ్లి ధాన్యం కుప్ప నుంచి మాత్రమే శాంపిల్‌ను సేకరించి, టెక్నికల్ అసిస్టెంట్ ఐదు రకాల నాణ్యతా పరీక్షలు పారదర్శకంగా చేయాలన్నారు. మొబైల్ యాప్ వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. కొనుగోలుకు కావాల్సిన అనాలసిస్ కిట్లు, గోనెసంచులు, హమాలీలు, వాహనాలు, ఇతర సామగ్రి ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి డి.వి రమణ, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పి.జయంతి, మార్కెటింగ్, వ్యవసాయశాఖ అధికారులు, ధాన్యం కొనుగోలు ఏజెన్సీ ఇన్‌ఛార్జీలు తదితరులు పాల్గొన్నారు.

మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

రణస్థలం : ఈనెల 21, 22 తేదీల్లో పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో నిర్వహిస్తున్న కౌలు రైతుల సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెలమల రమణ, పోలాకి ప్రసాదరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మహాసభల పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతుల రక్షణ కోసం సమగ్ర చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు రక్షణ కల్పిస్తామని చెప్పిన పాలకులు ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు.

కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అతివష్టి అనావష్టి కారణంగా కౌలు రైతులకు పెట్టుబడులు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2019 కౌలు రైతు చట్టం ప్రకారం భూ యజమాని సంతకం లేనిదే సిసిఆర్‌సి కార్డులు ఇవ్వడం లేదని, దీంతో వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకు నష్టపరిహారం అందడం లేదన్నారు. మహాసభల్లో పలు అంశాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో ఇప్పిలి సత్యం, ఇడదాసు తవిటయ్య, గొంతు శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు బాసటగా నిలవాలి

'చిన్నారికి చేదోడు'లో కలెక్టర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం రూరల్

పిల్లలకు బాసటగా పెద్దలు నిలవాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. ఎస్‌పి జి.ఆర్ రాధిక జిల్లాలో తొలిసారి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన చిన్నారికి చేదోడు కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని రాగోలులోని జెమ్స్ మెడికల్ కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. ఎస్‌పి రాధికతో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో హాస్టళ్లు, కళాశాలలకు వెళ్తున్న విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. సమస్యలను అధిగమించి ముందుకు వెళ్లాలని చెప్పారు. భయం లేకుండా విద్యార్థుల సమస్యలు వాలంటీర్లకు తెలియజేసే విధంగా కృషి చేయాలన్నారు. ఎస్‌పి రాధిక మాట్లాడుతూ జిల్లాలో వసతిగృహాలు, అనాథాశ్రమాల్లో ఉంటూ చదువుకుంటున్న పిల్లలను మానసిక పునరుత్తేజాన్ని, పరిరక్షణకు తోడ్పడడమే చిన్నారికి చేదోడు కార్యక్రమం ఉద్దేశమన్నారు. ఈ ఏడాదిలో చైల్డ్ మిస్సింగ్ కేసులు 98 నమోదయ్యాయన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌లపై పిల్లల్లో అవగాహన కల్పించాలన్నారు. సీనియర్ సిటిజన్ వాలంటీర్లు వసతిగృహాల్లో పిల్లలను కలిసే సమయంలో పాటించాల్సిన విధి విధానాలను వివరించారు. పిల్లలకు పలు సమస్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ జిల్లా అధికారి ఇ.అనురాధ మాట్లాడుతూ ఉదయం 6 నుంచి 9 వరకు, సాయంత్రం 6 నుంచి 9 గంటల వరకు సందర్శించి పిల్లల సమస్యలు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ నియాఖత్ అలీ, ఎఎస్‌పిలు కె.శ్రీనివాసరావు, టి.పి విఠలేశ్వర్, డిఎస్‌పిలు ఎం.మహేంద్ర, ఎం.శివరామరాజు, ఎస్.వాసుదేవ్, జి.శ్రీనివాసరావు, పిల్లల మానసిక వైద్య నిపుణులు వాసుదేవరావు, సిఐలు, సీనియర్ సిటిజన్లు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

కేన్సర్‌పై మరిన్ని పరిశోధనలు అవసరం



ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ప్రపంచవ్యాప్తంగా కేన్సర్ జయించడానికి ఆధునిక చికిత్స నుంచి మూల కణాల అభివృద్ధి వరకు మరిన్ని పరిశోధనలు జరగాల్సిన అవశ్యకత ఉందని అమేథీ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ హర గోవింద అన్నారు. నగరంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో రెండో రోజు శుక్రవారం కొనసాగిన జాతీయ సైన్స్ కాంగ్రెస్ కాన్ఫరెన్స్‌లో కేన్సర్ నిర్మూలన పరిశోధనలపై ప్రగించారు. పాపిల్లోమా వైరస్ వల్ల కలిగే గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్‌పై తాను చేసిన పరిశోధనలను వివరించారు. ఈ సదస్సులోనే సొసైటీ ఫర్ బయోటెక్నాలజిస్ట్స్ ఇండియా వార్షిక సమావేశం ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసినట్లుగా ఆ సంస్థ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ఇ.విజయన్ తెలిపారు. నూతన కార్యవర్గంలో ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల నుంచి ఆ సంస్థ జాయింట్ సెక్రటరీగా జీవ సాంకేతిక శాస్త్ర అధ్యాపకులు ఎం.ప్రదీప్, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా కళాశాల ప్రిన్సిపల్ పి.సురేకు చోటు కల్పించారు. కాన్ఫరెన్స్‌లో కళాశాల పరిపాలన అధికారి ఎన్.సూర్యప్రకాష్ సమన్వయకర్తలు వై.పోలినాయుడు, పి.రామారావు, ఐక్యుఎసి కోఆర్డినేటర్ సిహెచ్.శాంతిదేవి తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ అకాడమీస్ లెక్చర్ వర్క్ షాప్

ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో సైన్స్ అకాడమీస్ సౌజన్యంతో డిపార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ ఆధ్వర్యాన న్యూ ఫ్రాంటియర్స్ ఇన్ కెమికల్ సైన్సెస్ లెక్చర్ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ సిహెచ్.సుబ్రమణ్యం నానో పదార్థాల రకాలు, తయారీ తదితర వాటిపై ఉపన్యాసం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి.సురేఖ, రసాయన శాస్త్ర విభాగాధిపతి డి.ఆదినారాయణ, వర్క్‌షాప్ కోఆర్డినేటర్ ఎస్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం



శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ

కొత్తూరు: వైసిపి మూడున్నరేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యమని ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. మండలంలోని గురండిలో రూ.5 లక్షలతో బస్ షెల్టర్, రూ.4 లక్షలతోసిసి రోడ్డు పనులను ఎంపీ శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్నది రామ రాజ్యమని అన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలపై దాడులు, కేసులు పెట్టడం తప, ఈ కాలంలో వైసిపి ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి, భైరాగినాయుడు, దివ్య, గోవిందరావు, గార భాస్కరరావు, కె.వెంకటరావు, లక్ష్మణరావు, కుమార్ పాల్గొన్నారు.

జగనన్న క్రీడా సంబరాలు ప్రారంభం



జగనన్న క్రీడా సంబరాలను ప్రారంభిస్తున్న సాయిరాజ్

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

పట్టణంలోని సురంగి రాజా క్రీడా మైదానంలో జగనన్న క్రీడా సంబరాలను వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిరియా సాయిరాజ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని సురంగి రాజా క్రీడా మైదానం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. యువతను క్రీడా రంగంలో ప్రోత్సహిస్తూ వైసిపి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో క్రీడాకారుల అభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ శాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, ఉప్పాడ నారాయణమ్మ, కడియాల ప్రకాష్, కృష్ణ రౌలో, సల్ల దేవరాజ్, చాట్ల తులసిదాస్‌రెడ్డి, బలివాడ ప్రకాష్ పట్నాయక్, వార్డు కౌన్సిలర్లు తాడి ఆదిరెడ్డి, నీలపు లక్ష్మి, ఢిల్లీ, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

వారివి దొంగ పర్యటనలు



మాట్లాడుతున్న చింతాడ రవికుమార్

ప్రజాశక్తి - ఆమదాలవలస

ఎంపీ రామ్మోహన్‌నాయుడు, టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవివి దొంగ పర్యటనలని వైసిపి నాయకుడు చింతాడ రవికుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బొడ్డేపల్లిపేటలో ఉన్న జగనన్న ప్రజాసేవ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. టిడిపి మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజలను బతకనివ్వరని అన్నారు. వైసిపి హయాంలో పేదలు మూడు పుటలా తింటున్నారని అన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే తాబేదారులు, పెత్తందారుల రాజ్యమేలుతుందని ఎద్దేవా చేశారు. కూన రవికుమార్ చేసిన భూకబ్జాలు, ఇసుక దోపిడీ, అవినీతిని ఈ నియోజకవర్గ ప్రజలు ఇంకా మరచిపోలేదని చెప్పారు. త్వరలోనే నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు మారుతాయని, అప్పుడు ఎంపీ, కూనకు పరాభవం తప్పదని అన్నారు. ఆయనతో పాటు వైసిపి నాయకులు దానేటి రామ్మోహన్‌రావు, చింతాడ రాఘవేంద్రరావు, తదితరులు ఉన్నారు.

చినవంకలో ఎలుగు సంచారం



వజ్రపుకొత్తూరు: ఉద్దాన ప్రజలకు ఎలుగుబంట్ల భయం పోలేదు. ఈ ఏడాది ఇప్పటివరకు ఎలుగు దాడిలో ఆరుగురు గాయపడగా, ఇద్దరు మృతిచెందిన విషయం తెలిసిందే. గురువారం అర్ధరాత్రి చినవంక వీధుల్లో ఎలుగు సంచారంతో స్థానికులు భయాందోళన చెందారు. అటవీశాఖ అధికారులు స్పందించి ఎలుగు బంట్ల నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణ దానం



రక్తదానం చేస్తున్న యువత

పలాస: రక్తదానం ద్వారా ఆరోగ్యం పంతులుగా ఉండటమే కాకుండా మరొకరు ప్రాణాలను కాపాడవచ్చని రిటైర్డ్ డిఎస్‌సివి ప్రసాద్‌రావు అన్నారు. మండలంలోని గొల్ల మాకనపల్లి గ్రామంలో వివేకానంద యువజన సంఘం నాలుగో వార్షికోత్సవం సందర్భంగా కాశీబుగ్గ ప్రాణదాత బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని, అత్యవసర సమయాల్లో రక్తం ఎక్కువగా అవసరం ఉంటుందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని యువకులు ఎక్కువగా రక్తదానం చేయాలని సూచించారు. అనంతరం జిల్లా స్థాయికి క్విజ్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రాపాక పున్నమి మాస్టర్, రాపాక జోగారావు, ఎస్వీఎస్ఎస్ ఫుడ్ బ్యాంక్ ఇన్చార్జి సాయి, డిజే సాయి పాల్గొన్నారు.

సిఎం సభను విజయవంతం చేయాలి

జలుమూరు, పోలాకి: ఈ నెల 23న సిఎం జగన్మోహన్‌రెడ్డి సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం జలుమూరు ఎంపిడిఒ కార్యాలయంలో జలుమూరు, సారవకోట మండలాల వైసిపి ముఖ్య నేతలతో, నరసన్నపేటలోని వైసిపి కార్యాలయంలో వైసిపి నాయకులు, సర్పంచ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష(రీ సర్వే) రెండో విడత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించనున్నారని, ఈ సభకు భారీగా ప్రజలను తరలించి, విజయవంతం చేయాలని కోరారు.

జన సమీకరణ మా వల్ల కాదు

నరసన్నపేట సభలో కృష్ణదాస్ మాట్లాడి వెళ్లిన తరువాత జనసమీకరణ మా వల్ల కాదని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు చేతులెత్తేశారు. మరికొందరు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు మాట్లాడుతూ గెలిచిన తరువాత ప్రభుత్వం మాకు ఏం గుర్తింపు ఇచ్చిందని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో కనీసం ప్రజలు మిమ్మల్ని గుర్తించేలా అవకాశం ఏమైనా ఉందా? అని మండల స్థాయి కేడర్‌ను నిలదీశారు. మాకు గుర్తింపు లేనప్పుడు ఇప్పుడు ప్రజల్ని మేము పిలిస్తే వస్తారా, రారు కనుక మీరే పిలుచుకోండి అని కొందరు చెప్పడం విశేషం. మండలస్థాయి కేడర్ మాత్రం ఈ మూడు రోజులు కష్టపడి పని చేయండి, కార్యక్రమమైన తరువాత మాట్లాడుకుందామని చెప్పి, సముదాయించారు.

వారంలో తీరు మారకుంటే చర్యలు

డిసిహెచ్ఒ భాస్కరరావు



వైద్యులతో మాట్లాడుతున్న భాస్కరరావు

ప్రజాశక్తి - పొందూరు

నిరుపేదలకు వైద్యసేవలను అందజేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఆస్పత్రిలో ప్రసూతి ఆపరేషన్లు జరగడం లేదని, వారం రోజుల్లో వైద్యులు తీరు మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవని డిసిహెచ్ఒ జె.భాస్కరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పొందూరు ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో వైద్యసేవలు సక్రమంగా అందడం లేదని, దీంతో వైద్యుల పనితీరుపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. ఆరుగురు వైద్యులు ఉండి 24గంటలు సేవలను అందించలేకపోతున్నారని పేర్కొన్నారు. గైనక్ స్పెషలిస్టు, ఎనస్తీసియన్ ఉన్నప్పటికీ ప్రసవాలు, ఆపరేషన్లు ఎందుకు తక్కువగా ఉన్నాయని, అంతేకాకుండా ఆసుపత్రిలో జరిగే ప్రసవాలు, ఆపరేషన్లపై గ్రామాల్లో ప్రచారం జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో పనితీరును మార్చుకోవాలని లేకుంటే వేటు తప్పదని హెచ్చరించారు. ఇకపై ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచాలని దీనికి పూర్తిస్థాయిలో బాధ్యత తీసుకోవాలని వైద్యులకు ఆయన సూచించారు. అనంతరం ఆసుపత్రిలో మందులను, రికార్డులను పరిశీలించారు. ఆయనతో పాటు ఆసుపత్రి సూపరెండెంట్ ఆర్.రామదాస్, వైద్యాధికారులు శైలజ, కవిత, సత్యసాయి, ప్రతిభ, తదితరులు ఉన్నారు.

నాడు-నేడుతో మహర్దశ



పనులను పరిశీలిస్తున్న ప్రకాశరావు

సరుబుజ్జిలి: నాడు, నేడు పనులతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ పట్టిందని ఇంటర్మీడియట్ జిల్లా వత్తి విద్యా శాఖాధికారి కోట ప్రకాశరావు అన్నారు. మెరుగైన సౌకర్యాల కల్పన ద్వారా విద్యార్థులకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతోన్న నాడు-నేడు పనులను ఆయన పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశమై అకడమిక్ విషయాలు సమీక్షించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ సబ్జెక్టుల్లో ఖాళీగా ఉన్న పోస్టుల విషయమై ఆర్‌జెడి, కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. తదుపరి అనుమతులు రాగానే అతిథి అధ్యాపకులతో భర్తీ చేస్తామని అన్నారు. కళాశాల సిబ్బంది టీచింగ్ డైరీలు, పుస్తకాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది కొరత విషయాన్ని ప్రిన్సిపాల్ రాబిల్లి భూషణరావు డివిఇఒ దృష్టికి తీసుకురాగా, సమీప కళాశాలల నుంచి సంబంధిత అధ్యాపకులను వారానికి రెండు రోజుల తాత్కాలిక పద్ధతి ద్వారా సర్దుబాటు చేయనున్నామని ప్రకాశరావు తెలిపారు. కళాశాలలో ఎంసెట్, నీట్ తదితర పోటీ పరీక్షల పుస్తకాలను ఆవిష్కరించారు. ఆయన వెంట ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి దుగ్గివలస రాంప్రసాద్, లైబ్రేరియన్ రామారావు, అధ్యాపకులు చిన్నారావు, కృష్ణమూర్తి, వినోద్‌రాజు శ్రీనివాసరావు, విజయ, కమలాకరరావు పాల్గొన్నారు.

అందుబాటులో విత్తనాలు

పోలాకి: రైతులకు రబీ సీజన్‌కు అవసరమైన విత్తనాలు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ ఎడిఎ రవీంద్ర భారతి తెలిపారు. శుక్రవారం ధీర్ఘాశి సచివాలయంలో రైతులకు పెసర, మినప విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలాకి మండలానికి 2000 కేజీలు మినప విత్తనాలు, వెయ్యి కేజీలు పెసర విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ఇప్పటివరకు 186 మంది రైతులకు పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రస్తుతం వరి కోతల విషయంలో యంత్రాలు ద్వారా చేసినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విఎఎ ఇందిరా, తమ్మయ్య, రాము, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



చెక్కును అందిస్తున్న సీదిరి అప్పలరాజు

ఎలుగు దాడి బాధితులను ఆదుకుంటాం

మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

ప్రజాశక్తి - వజ్రపుకొత్తూరు

ఎలుగుబంటి దాడి బాధితులను అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. ఈ ఏడాది జూన్‌లో వజ్రపుకొత్తూరు గ్రామానికి చెందిన ఏడుగురుపై ఎలుగు దాడి చేసిన ఘటనలో ఇద్దరు మృతి చెందిన విషయం తెలిసిందే. ఎలుగు దాడి బాధితులు కలిశెట్టి అప్పలస్వామి, పోతనపల్లి తారకేశ్, ఉప్పరపల్లి సంతోష్‌కుమార్‌కు రూ.75 వేలు చొప్పున అటవీశాఖ మంజూరు చేసిన మొత్తాన్ని మంత్రి డాక్టర్ అప్పలరాజు శుక్రవారం అందజేశారు. తన క్యాంపు కార్యాలయంలో బాధితులకు నగదును అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ సీదిరి మాట్లాడుతూ ఎలుగు బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందన్నారు. బాధితుల వైద్యానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరించిందన్నారు. దురదృష్టవశాత్తు ఇద్దరు మృతి చెందారని అన్నారు. కార్యక్రమంలో అటవీశాఖ రేంజ్ అధికారి ఎఎంకె నాయుడు, జెడ్‌పి వైస్ చైర్‌పర్సన్ ప్రతినిధి పాలిన శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి ఇరోతు హేమంతరాజు, బచ్చల జోగారావు, దువ్వాడ ఉమామహేశ్వరరావు, కె.విఘ్నేష్, వంక నూకరాజు, వాసు, రమేష్, పి..లక్ష్మణ్, హేమచంద్, ఎఎస్ఐ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఇచ్ఛాపురం: మండలంలో టి.బరంపురం పంచాయతీకి చెందిన సర్పంచ్ కారంగి త్రినాథ్ తల్లి కారంగి లక్ష్మమ్మ ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న పిరియా సాయిరాజ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతో పాటు దుక్క లోకేశ్వరరెడ్డి, ఉప్పాడ రాజారెడ్డి, కృష్ణ రౌలో, దేవరాజు, గురుమూర్తి, మోహన్‌రావు, నూకయ్యరెడ్డి, తులసీదాస్‌రెడ్డి, బలివాడ ప్రకాష్‌పట్నాయక్, చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

కనిమెట్టలో ఆక్రమణలు తొలగింపు

- కోర్టులో కేసు ఉండగా తొలగించారు : బాధితులు
- నిబంధనల ప్రకారమే చేశాం : అధికారులు



జెసిబితో తొలగించిన ప్రహరీ, రేకుల షెడ్లు

ప్రజాశక్తి - పొందూరు

మండలంలోని కనిమెట్ట గ్రామంలోని కోనేరు చెరువు గట్టుపై ఆక్రమణలకు జెసిబి సహాయంతో రెవెన్యూ అధికారులు శుక్రవారం తొలగించారు. వివరాలిలా ఉన్నాయి. గ్రామంలోని 166 సర్వే నంబరులో కోనేరు చెరువు స్థలంను గ్రామానికి చెందిన 10మంది ఆక్రమించుకున్నారని, వాటిని తొలగిస్తున్నట్లు అధికారులు నోటీసులు జారీచేశారు. ఇందులో చెరువుగట్టును ఆక్రమించుకుని నాయినిపాత్రుని సుశీల ఇంటి ప్రహరీతో పాటు, షెడ్లు నిర్మాణం జరిపారని, వాటిని మూడు రోజుల్లో తొలగించాలని, లేకుంటే తామే తొలగిస్తామంటూ గురువారం సాయంత్రం పంచాయతీ అధికారులు నోటీసులు అందజేశారు. అనంతరం శుక్రవారం ఉదయం పోలీసుల సమక్షంలో జెసిబిలతో ఇంటి ప్రహరీతో పాటు రేకుల షెడ్లును తొలగించారు. తమ జిరాయితీ స్థలంలో ఉన్న ప్రహరీని, షెడ్లును ఆక్రమణలంటూ అధికారులు కూల్చివేయడం దారుణమంటూ సుశీల కుటుంబ సభ్యులు అడ్డుకునేందుకు ప్రయత్నించినప్పటికీ ఉద్రిక్తపరిస్థితుల నడుమ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అండతో తొలగించారు.

రాజకీయ కక్షతో తొలగింపు

గ్రామంలోని సర్వే నెంబర్ 165లో తన తండ్రి ఇచ్చిన 15 సెంట్లు స్థలంలో ఇళ్లు కట్టుకుని ప్రహరీని నిర్మించగా అది ఆక్రమణ అని చెప్పి రాజకీయ కక్షతో వైసిపి నాయకులు, అధికారులు కలిసి తొలగించారంటూ నాయినిపాత్రుని సుశీల, ఆమె కుటుంబ సభ్యులు రోధించారు. గత ఎన్నికలలో తమకు అనుకూలంగా ఓటు వేయలేదని కక్ష కట్టి ఈ విధంగా చేసారంటూ వారు ఆరోపించారు. తాము నిర్మించుకున్న ప్రహరీ మా జిరాయితీ స్థలంలోనే ఉందని, ఈ వివాదం కోర్టులో నడుస్తుండడంతో పాటు, ఇంజెక్షన్ ఆర్డర్ ఉన్నప్పటికీ కోర్టు ఆదేశాలను దిక్కరిస్తూ ఈ విధంగా తొలగించడం ఏమిటంటూ వారంతా అధికారులను ప్రశ్నించారు. అంతేకాకుండా గురువారం సాయంత్రం నోటీసులు ఇచ్చి మూడు రోజులు గడువు ఇస్తున్నామని అందులో పేర్కొని శుక్రవారం ఉదయమే జేసీబీలతో వచ్చి ఈ విధంగా చేశారంటూ రోదించారు. దీనిపై మేము కోర్టును ఆశ్రయిస్తామని బాధితులు పేర్కొన్నారు. నిబంధనల మేరకు ఆక్రమణలను తొలగించాం...పంచాయతీ,రెవిన్యూ అధికారులు సర్వే నెంబర్ 166లో రెవిన్యూ అధికారులు ఆక్రమణలను గుర్తించిన మేరకు మాత్రమే తొలగించామని పంచాయతీ కార్యదర్శి వెంకటరామరాజీవ్ పేర్కొన్నారు. సర్వే నెంబర్ 165 మేరకు మాత్రమే వారు కోర్టు ఆదేశాలు చూపించారని అన్నారు. బాధితుల కోరిక మేరకు మరలా మండల సర్వేయర్‌తో సర్వే జరుపుతున్నామని వారి జిరాయితీ స్థలంలో ప్రహరీ, షెడ్లును తొలగించినట్లు అయితే తామే వాటిని తిరిగి పునర్నిర్మాణం జరిపి అప్పగిస్తామని కార్యదర్శి తెలిపారు. ఇందులో ఎస్ఐ.లక్ష్మణరావు, విఆర్ఒ గోవిందరావు, పలువురు పంచాయతీ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఇఒపిఆర్‌డి వేధింపులు భరించలేం

చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శుల డిమాండ్



ఇఒపిఆర్‌డి చర్యలను వివరిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

ప్రజాశక్తి - నౌపడ

సంతబొమ్మాళి మండల పరిషత్ విస్తరణ అధికారి(ఇఒపిఆర్‌డి) హనుమంతు శశిభూషణరావు వేధింపులు భరించలేమని, తక్షణమే ఆయనపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిడిఒ ఉమా సుందరి, ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావు, పిఎసిఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సంఘం కార్యదర్శి ఢిల్లేశ్వరరావు మాట్లాడుతూ ఇఒపిఆర్‌డి మద్యం సేవించి కార్యాలయానికి వస్తున్నారని, కార్యదర్శులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఆయనతో చాలా సమస్యలు ఎదుర్కొంటున్నామని వివరించారు. ఓ పంచాయతీ కార్యదర్శికి మద్యం మత్తులో చెప్పు చూపిస్తూ బెదిరించారని తెలిపారు.కార్యాలయానికి వచ్చే మహిళలు, మహిళా సిబ్బంది మద్యం మత్తులో ఆయన చేస్తున్న చర్యలపై ఇబ్బందులు పడుతున్నారని సమావేశంలో ప్రస్తావించారు. పంచాయతీ కార్యదర్శులకు నగదు డిమాండ్ చేసి, మళ్లీ వారి పైనే నోటికి వచ్చినట్లు దూషిస్తున్నారని వాపోయారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రెండు రోజులు సెలవు అడిగినందుకు పత్రాలు చింపేయడమే కాకుండా, తన తల్లిని దూషించారని వాపోయారు. మద్యం మత్తులో మంగళవారం కార్యాలయంలోనే బట్టలు విప్పి అర్ధ నగ్నంగా హంగామా చేశారని తెలిపారు. ఉన్నతాధికారులు, ప్రభుత్వం స్పందించి ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేశారు.. దీనిపై మేరుగు అప్పారావు మాట్లాడుతూ అధికారులు అసభ్యకర చేష్టలతో మండలానికి చెడ్డ పేరు వస్తే సహించేది లేదని హెచ్చరించారు. సిబ్బంది పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వ పెద్దలు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఎంపిడిఒ ఉమా సుందరి మాట్లాడుతూ ఇఒపిఆర్‌డి తీరు మార్చుకోవాలని గతంలో చాలా సార్లు చెప్పినా ఆయన పద్ధతి మార్చుకోలేదని అన్నారు. సిబ్బంది పడుతున్న ఆవేదనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి ప్రతినిధులు భీమారావు, రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రిగ్స్ పోటీలకు ఆన్‌లైన్ ఎంట్రీలు

ఇచ్ఛాపురం: గ్రిగ్ పోటీలకు ఆన్‌లైన్ ఎంట్రీలు శనివారం నాటికీ పూర్తి చేయాలని వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జోన్ ఒన్ అధ్యక్షులు కె.పద్మనాభంరెడ్డి సూచించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. 25న మండల స్థాయిలో ఖోఖో బిర్లంగి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో, 26న వాలబాల్, కబడ్డీ పోటీలు సురంగిరాజా మైదానంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం మంజూరు

ఆమదాలవలస: పట్టణానికి ఇండోర్ స్టేడియం మంజూరైనట్లు వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వెంటక చిరంజీవినాగ్ అన్నారు. శుక్రవారం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇండోర్ స్టేడియం మంజూరు చేస్తూ ప్రభుత్వం జిఒ 204ను విడుదల చేసిందని, రూ.7.15 కోట్లు మంజూరైనట్లు తెలిపారు.



రాములు



లక్ష్మి



గుర్తుతెలియని వాహనం ఢీకొని


ఇద్దరు మహిళలు దుర్మరణం

ప్రజాశక్తి - లావేరు

మండలంలోని ఆదపాక కూడలి జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని రహదారి క్లీనింగ్ చేస్తున్న మహిళా కూలీలు అక్కడికి అక్కడే మృతిచెందారు. పోలీసుల కథనం ప్రకారం.. రణస్థలం మండలం మహంతిపాళెం గ్రామానికి చెందిన కొరాడ లక్ష్మి(5), నాసరి రాములు(47) జాతీయ రహ దారి కాంట్రాక్టరు వద్ద రెండేళ్లుగా పని చేస్తున్నారు. రోజూ మాదిరిగానే శుక్రవారం రోడ్డు క్లీనింగ్ పనుల్లో పాల్గొన్నారు. ఆదపాక కూడలి సమీపంలో రహదారి క్లినింగ్ చేస్తుండగా శుక్రవారంసాయంత్రం విశాఖ నుంచి శ్రీకాకుళం వెళ్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ఈ సమయంలోఎవరూ లేకపోవడంతో వాహనాన్ని గుర్తించలేకపోయారు. మృతురాలు లక్ష్మికి భర్త తవుడు, పిల్లలు ప్రసాద్, పద్మ, కళ్యాణి ఉన్నారు. నాసరి రాములకు భర్త సూరప్పడు, పిల్లలు మాధవి, లీలాప్రసాద్ ఉన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని పరిశీలించారు. కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు చేరుకొని, విలపించారు. పోలీసులు మృతదేహాలను రిమ్స్‌కు తరలించారు. ఎస్ఐ చామంతుల రామారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

స్పీకర్ తమ్మినేని సీతారాం



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ప్రజాశక్తి - ఆమదాలవలస

అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. శుక్రవారం మండలంలోని కనుగులవలస గ్రామంలో రూ.31.75 లక్షలతో మనబడి నాడు, నేడు పాఠశాల ఆధునికరణ పనులు, రూ.22 లక్షలతో ఆర్‌బికె, రూ.76.21 లక్షలతో జలజీవన్ మిషన్‌లో భాగంగా ఇంటింటికీ కుళాయి పనులకు స్పీకర్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. రూ.40 లక్షలతో పూర్తయిన సచివాలయ భవనాన్ని, రూ.6.80 లక్షలతో చేపట్టిన విద్యుత్ ఫీడర్‌ను స్పీకర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సిఎం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు మాదిరిగా పని చేస్తున్నారని అన్నారు. 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమాన్ని పైలట్ ప్రాజెక్టుగా మన జిల్లాలోనే ప్రారంభించారని, పేదలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి టి.శ్రీరామ్మూర్తి, జెడ్‌పిటిసి బి.గోవిందరావు, పిఎసిఎస్ అధ్యక్షులు జి.శ్రీనివాసరావు, మాజీ జెడ్‌పిటిసి బి.సరోజనమ్మ, నారాయణరావు,పి.అనసూయమ్మ, నిరంజన్, నీలారావు, సైలాడ దాసునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

14వ వార్డు ఐజె.నాయుడు కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వంలో స్పీకర్ పాల్గొన్నారు. విద్యుత్, వీధిలైట్లు, పారిశుధ్యం సమస్యలపై స్థానికులు ఆయనకు విన్నవించగా సమస్యలపై చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పరిష్కరించగలిగే సమస్యలపై ప్రజలను తప్పుదారిపట్టిస్తే సహించేదిలేదని స్పష్టంచేశారు. ఒంటరి మహిళ మట్ట సావిత్రి(80) విజ్ఞప్తి మేరకు ఆమె ఇంటి నిర్మాణానికి అధికారులు, కాంట్రాక్టరుతో మాట్లాడి స్పీకర్ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో కమిషనరు ఎం.రవిసుధాకర్, ఎఇ కె.అప్పలనాయుడు, నాయకులు శ్రీనివాసరవు, ఉమామహేశ్వరరావు, బి.అజంతాకుమారి, బి.చిన్నంనాయుడు, కె.శ్యాంప్రసాదరావు, బి.వి.రమణమూర్తి, బి.పద్మావతి, ఎం.జోగారావు, బి.రవి, ఎం.రమేష్, వై.గిరి, జి.లోకేష్, ఎస్.మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న సాయిరాజ్, రాజ్యలక్ష్మి



మహిళతో మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

గడప గడపకూ సంక్షేమ పథకాలు

రణస్థలం: ప్రభుత్వం గడప గడపకూ సంక్షేమ పథకాలను అందిస్తోందని ఎమ్మెల్యే జి.కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని రావాడలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రజల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం అందించిన సహాయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా ప్రభుత్వ పథకాలు రాకుంటే తన దృష్టికి తేవాలని కోరారు. ఈ సందర్భంగా పింఛన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎం.పెద్దరామునాయుడు, బడి రాంబాబు, పిఎసిఎస్ చైర్మన్ జి.తిరుపతినాయుడు, గొర్లె అప్పలనర్స, కె.తవిటయ్య, లంక, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీలోని 13వ వార్డు బెల్లుపడాలో రూ.4లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు వైసిపి ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి శుక్రవారం భూమి పూజ చేశారు. రోడ్డు నిర్మాణం వేగవంతం చేయాలని అధికారులకు వారు సూచించారు. కార్యక్రమంలో కమిషనరు రమేష్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ లోకేష్, ఉప్పాడ నారాయణమ్మ, మధుమూర్తి, జగన్, లక్ష్మి, ఆదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పుస్తకం ఉత్తమ నేస్తం


వ్యాసరచన పోటీలో విద్యార్థులు

ప్రజాశక్తి - విలేకరుల యంత్రాంగం

పుస్తకం ఉత్తమ నేస్తమని గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి బుర్రి కుమార్‌రాజు అన్నారు. శుక్రవారం లావేరు శాఖా గ్రంథాలయంలో లిటిల్ స్కూల్ ఆధ్వర్యాన నిర్వహించిన నృత్య పోటీల్లో గెలుపొందిన వారికి ఆయన బహుమతులు ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ రోజు ఐఎఎస్, ఐపిఎస్‌లు అంతా గ్రంథాలయాల్లోనే చదివారని గుర్తుచేశారు. పుస్తక పఠనంతో విజ్ఞానం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎం.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ టి.బాలరాజు, ఎ.గడ్డియ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన, వ్యక్తిత్వ వికాస పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి సాయికాలనీ ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం ఆసపాన ఈశ్వరరావు బహుమతులు అందించారు. కార్యక్రమంలో వి.రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

జి.సిగడాం శాఖా గ్రంథాలయంలో 9, 10 తరగతుల విద్యార్థులకు సామాజిక మాధ్యమం, యువతపై ప్రభావం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో వై.అమర్‌నాథ్, ఉపాధ్యాయులు లక్ష్మణ్, ఈశ్వరరావు, విజయ, తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం శాఖా గ్రంథాలయంలో సామాజిక మాధ్యమాలు, యువతపై ప్రభావం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఇఒ త్రినాథరావు, పి.వరలక్ష్మి, ఉపాధ్యాయులు, పాఠకులు పాల్గొన్నారు.

నందిగాం మండలం పెద్ద తామరపల్లి గ్రంథాలయంలో విద్యార్థులతో పుస్తక పఠనం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుధారాణి దేవేంద్ర, లావణ్య, హేమసుందరరావు, చంద్రశేఖరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస శాఖా గ్రంథాలయంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో శాఖా గ్రంథాలయాధికారి అన్నెపు కోటేశ్వరరావు, గ్రంథాలయ పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి జెడ్‌పి ఉన్నత పాఠశాలలోవిద్యార్థులకు వ్యాసరచన పోటీలునిర్వహించారు. విజయం సాధించిన వారికి ఆదివారం బహుమతులు ఇవ్వనున్నట్లు హెచ్‌ఎం హనుమంతు శివప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయాదికారి బ్రహ్మయ్యతదితరులు పాల్గొన్నారు.

నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శాఖా గ్రంథాలయాధికారి బి.రూపావతి ఆధ్వర్యంలో దిశ చట్టం౦ విద్యార్థులకు డిబెట్, క్విజ్, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు దాశరధి, పివి అప్పలరాజు, ఉపాధ్యాయులు గోపాలకృష్ణ, వెంకటరమణ, వెంకటరావు, జయ కష్ణ, బాలరాజు, ప్రేమ కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం శాఖా గ్రంథాలయంలో భగత్ సింగ్ జీవిత చరిత్రపై విద్యార్థులకు డిబెట్ నిర్వహించారు. కార్యక్రమంలో పూర్ణ చంద్ర బెహరా, జి.సత్యనారాయణ, వై.లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పోలాకి శాఖా గ్రంథాలయంలో కె.మానస ఆధ్వర్యాన విద్యార్థులకు ఆటల పోటీలు, డిబెట్, క్విజ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు పిబికె.శర్మ, పూర్ణచంద్ర బెహరా, మహేష్, దుర్యోధన, వినోద్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు క్విజ్‌పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శనరావు, హనుమంతు వినయ్, ఉదయ్‌కిరణ్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.


పలాసలో...


రణస్థలంలో..

పొందూరు మండలం కింతలి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం గోవిందరావు ఆధ్వర్యాన పుస్తక ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రంధాలయ అధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు

వ్యక్తిత్వ వికాసానికి పుస్తకాలు ఎంతో తోడ్పాటు నందిస్తాయని ప్రజారోగ్య శాఖ ఇఇ పి.సుగుణాకర్ అన్నారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వ్యక్తిత్వ వికాస దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు చదవడం అలవాటుగా మార్చుకుంటే ప్రయోజకులవుతారన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సువ్వారి సువర్ణ, కార్యదర్శి బి.కుమార్ రాజా, డిప్యూటీ లైబ్రేరియన్ వి.వి.జి.ఎస్ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.


జి.సిగడాంలో..


పొందూరు : పుస్తక ప్రదర్శన చేస్తున్న గోవిందరావు


కవిటిలో...

ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి


రైతులకు విత్తనాలను పంపిణీ చేస్తున్న సాయికృష్ణ

ప్రజాశక్తి - పలాస

ఖరీఫ్ అనంతరం ఆరు తడి పంటలపై రైతులు దృష్టి సారించాలని పలాస ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, వ్యవసాయ అడ్వైజర్ బోర్డ్ చైర్మన్ జి.వేణుగోపాల్ అన్నారు. మండలంలోని కైజాల గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు వేరుశనగ విత్తనాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేరుశనగ పంటల ద్వారా రైతులకు లాభాలు చేకూరుతాయన్నారు. రైతులకు అండగా ప్రభుత్వం 40శాతం సబ్సిడీపై వేరుశనగ విత్తనాలను పంపిణీ చేస్తుందని చెప్పారు. ఆరుతడి పంటలు పండించడం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందవచ్చునని రైతులకు సూచించారు. కార్యక్రమంలో తర్లకోట సర్పంచ్ కొర్ల శివకష్ణ, మాజీ సర్పంచ్ బత్తిన అప్పలస్వామి, వ్యవసాయ శాఖ ఎఇఒ పాపారావు, కె.మల్లేశ్వరరావు, బత్తిని బాలకృష్ణ, తెప్పల గణపతి, బత్తిని మాధవరావు, రైతులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా డాగురే జయంతి


డాగురే చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న సంఘ నాయకులు

ప్రజాశక్తి-శ్రీకాకుళం అర్బన్

కెమెరా సృష్టికర్త లూయిస్ జాక్విన్ మండే డాగురె 235వ జయంతి వేడుకలను నగరంలోని నటరాజ్ ఫొటో ఎంపోరియంలో శుక్రవారం నిర్వహించారు. డాగురే చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు విస్సు, మహవీర్ వెంకటేష్, సింధు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంరక్షణపై మరింత శ్రద్ధ

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

యూత్ క్లబ్ బెజ్జిపురం ఆధ్వర్యాన చైల్డ్‌లైన్, కొలాబ్ ప్రాజెక్టు సంస్థ చైల్డ్‌లైన్ సే దోస్తీ బాలల హక్కుల వారోత్సవాలు నగరంలోని తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ రాజు మాట్లాడుతూ బాలలు, మహిళల సమస్యలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలన్నారు. బాల్యాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరికి ఉందన్నారు. బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, బాల కార్మిక చట్టాలపై సరైన అవగాహన కలిగి ఉంటే వారికి రక్షణగా ఉండగలమన్నారు. యూత్‌క్లబ్ బెజ్జిపురం, చైల్డ్‌లైన్ కొలాబ్ ప్రాజెక్టు కోశాధికారి జి.అప్పలనాయుడు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా చైల్డ్‌లైన్ సే దోస్తీ వారోత్సవాలు జరుగుతున్నాయని, ఈ వారోత్సవాల ద్వారా చట్టాలపై అవగాహన కలిగిస్తున్నట్లు తెలిపారు. చట్టాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. 18 ఏళ్ల లోపు బాలలు ఎటువంటి ఆపదలో ఉన్నా చైల్డ్‌లైన్ టోల్ ఫ్రీ నంబరు 1098కు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో వన్ టౌన్, రూరల్ చైల్డ్ వెల్ఫేర్ పోలీస్ ఆఫీసర్స్ ఎఎస్‌ఐలు జి.త్రినాథరావు, కె.రేణుక రాణి, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ పి.హేమలత తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు ధ్రువపత్రాల జారీ



పర్లాకిమిడి: గజపతి జిల్లా కాశీనగర్ సమితి కార్యాలయంలో వికలాంగులకు శుక్రవారం సమితి అధ్యక్షులు బల్ల శాయమ్మా, బిడిఒ ప్రవాస్ కుమార్ బెహరా, సబ్ డివిజనల్ సామాజిక భద్రతా అధికారి అధ్వర్యంలో గుర్తింపు పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా 191 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 25 మందిని అనర్హులుగా, 166 మందిని అర్హులుగా గుర్తించారు. వీరందరికీ యూనిక్ విజబిలిటీ ఐడి. కార్డులు ఇవ్వనున్నారని అధికారులు తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం


మాట్లాడుతున్న వెంకటేష్

ప్రజాశక్తి - ఆమదాలవలస

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సిఎఫ్ఎల్ కో-ఆర్డినేటర్ చిగురుపల్లి వెంకటేష్ అన్నారు. శుక్రవారం ఎల్ఎన్‌పేట మండలం కోవిలాంలో యూనియన్ బ్యాంకు సౌజన్యంతో ఎస్ఎస్‌టి స్వచ్ఛంద సంస్థ నిర్వహణలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన డిజిటల్ పేమెంట్స్ వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించారు. రూపే, ఎటిఎం కార్డుల వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. కార్యక్రమంలో ఆర్‌పి రాజ్యలక్ష్మి, వాలంటీరు రాధిక, జ్యోతి, రామారావు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

నందిగాం: వాట్సాప్, ఈ-మెయిల్ ద్వారా మీ బ్యాంకు సేవలపై ఎటువంటి సమాచారం వచ్చినా మీరు స్పందించకుండా నేరుగా బ్యాంకు అధికారులను సంప్రదించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజరు కోరాడ శ్రీధర్ అన్నారు. శుక్రవారం బ్యాంక్ ఆవరణలో బ్యాంకు ఖాతాలు, సైబర్ మోసాలపై ఖాతాదారుల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చిన మెసేజ్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఒపెన్ చేయకుండా డెలిట్ చేయాలని సూచించారు. క్యాష్ ఆఫీసరు డి.రామకృష్ణ, క్యాషియర్ హరినాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ


పరామర్శిస్తున్న రామ్మోహన్‌రావు

ప్రజాశక్తి - ఆమదాలవలస

మండలంలోని దన్నానపేట గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు గొర్లె బానోజీనాయుడు(22) ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేడాడ రామ్మోహన్‌రావు శుక్రవారం కుటుం సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జన సైనికులు రాజశేఖర్, మణికంఠ, వంశీ, అప్పలనాయుడు, రాంబాబు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

మెళియాపుట్టి: డిసెంబర్ 3, 4 తేదీల్లో శ్రీకాకుళంలో జరగనున్న సిఐటియు జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.సూరయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కార్మికులంతా పాల్గొని సభలను విజయవంతం చేయాలన్నారు. గురువారం క్వారీ ప్రమాదంలో మృతిచెందిన వ్యక్తి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

చైల్డ్‌లైన్ దోస్తీ పోస్టర్ ఆవిష్కరణ

ఇచ్ఛాపురం: చైల్డ్ లైన్ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం చిన్నారులతో అధికారులు చైల్డ్‌లైన్ దోస్తీ నిర్వహించారు. చైల్డ్‌లైన్ కో-ఆర్డినేటర్ జాస్మిన్ కుమారి ఆధ్వర్యాన పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రామారావు, ఎంఇఒ అప్పారావు, ముళి, మెప్మా అధికారి జానకి రామారావు, బాలరాజు, సంతోష్, సిఆర్‌పిలు కామేష్, మోహన్, రవి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా 'మాతృమూర్తి'


నిత్యావసర సరుకులు అందజేస్తున్న మాతృమూర్తి యువజన సంఘం సభ్యులు

ప్రజాశక్తి - కవిటి

మండలంలోని సహలాల పుట్టుగ గ్రామానికి చెందిన అగ్నిప్రమాద బాధితురాలు ఈర కుమారి కుటుంబానికి కుసుంపురం మాతృమూర్తి యువజన సేవా సంఘం అండగా నిలిచింది. శుక్రవారం గ్రామానికి చేరుకున్న సంస్థ సభ్యులు అన్నపూర్ణ అమృతహస్తం పేరిట నెలకు సరిపడ నిత్యావసర సరుకులు, రెండు నెలలకు సరిపడ కరెంటు బిల్లుకు నగదు అందజేశారు. వారు మాట్లాడుతూ దయనీయస్థితిలో ఉన్న కుమారి కుటుంబాన్ని దాతలు ఉదారంగా ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘ నాయకులు నల్లాన నాగు, సింధుల మోహన్‌రావు , సురేష్, నీలయ్య, రమేశ్, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

పేటలో 'సిపిఎస్ ఇంటికి యుటిఎఫ్'


ఉపాధ్యాయులతో మాట్లాడుతున్నకిశోర్

ప్రజాశక్తి - నరసన్నపేట

సిపిఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ సిపిఎస్ ఇంటికి యుటిఎఫ్ కార్యక్రమం చేపట్టింది. అందులో భాగంగా శుక్రవారం నరసన్నపేటలోని సిపిఎస్ ఉపాధ్మాయుల ఇంటిని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కిషోర్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పక్షంలో ఉండేటప్పుడు ఎన్నికల హామీగా వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి ఇచ్చిన హామీని అమలు చేయకుండా సిపిఎస్ రద్దు చేయమని పోరాటం చేస్తుంటే ఉద్యోగులు, ఉపాధ్యాయులు మీద నిర్బంధాలు, బైండోవర్ కేసులు మోపుతూ ఉద్యమాలని అణచివేయాలని చూస్తుందని ఈ విధానం సరికాదని, ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని సిపిఎస్‌కి ప్రత్యామ్నాయం జిపిఎస్ కాదని ఒపిఎస్ మాత్రమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రానున్న కాలంలో పెద్ద ఎత్తున సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులతో ఒక పోరాట కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బమ్మిడి శ్రీరామ్మూర్తి, రాష్ట్ర కౌన్సిలర్ కె.వైకుంఠరావు, నరసన్నపేట మండల ప్రధాన కార్యదర్శి కె.ఆదినారాయణ, పోలాకి అధ్యక్షుడు ఎస్. రాజేష్ కుమార్, సారవకోట ప్రధాన కార్యదర్శి బి.శ్యామ్, రామారావు, ఎం.సంతోషకుమార్, డి.గణేష్, కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

లో ఓల్టేజీ సమస్యను పరిష్కరించాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ప్రజాశక్తి-రణస్థలం

గ్రామాల్లో లో ఓల్టేజీ సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ విద్యుత్‌శాఖ అధికారులతో సమీక్షా సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో లో వోల్టేజీ సమస్యలు తలెత్తకుండా చూడాలని, అవసరమయ్యే చోట ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాత వైర్లు మార్పిడి చేయాలని, ,రైతులకు వ్యవసాయ విద్యుత్ సక్రమంగా సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన విద్యుత్ సమస్యలను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులుకు ఆదేశించారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు బయ్యన్‌నాయుడు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రమణమూర్తి, రణస్థలం, లావేరు, ఎచ్చెర్ల, జి.సిగడాం మండలాల ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజినీర్స్, శ్రీనివాసరావు, వెంకటరమణమూర్తి, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

టమోటా సాగుపై అవగాహన


మాట్లాడుతున్న ఎంపిపి డాక్టర్ ఎన్ దాసు

ప్రజాశక్తి-సోంపేట

మండలంలోని జింకభద్ర, బెంకిలి రైతులకు శుక్రవారం వ్యవసాయ సహాయ సంచాలకులు జగన్మోహన్‌రావు ఆధ్వర్యంలో టమాట సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, రైతులకు టమాట సాగుపై మెలకువలు తెలియ చేశారు. టమాట సాగు సందర్భంగా అదనంగా గట్లపై మొక్కజొన్న, పసుపు, మధ్య మధ్యలో బంతి, ఆముదం పంటల సాగును చేపట్టాలని సూచించారు. అలాగే పంటను పురుగుల నుంచి సంరక్షించుకునేందుకు అక్కడక్కడ పక్షి స్థావరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అధికారుల సూచనలు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలన్నారు. కార్యక్రమంలో ఉద్యానవన శాస్త్రవేత్త డాక్టర్ వి.హరికుమార్, ఉద్యాన శాఖ అధికారి మాధవిలత, సర్పంచ్ తామాడ పద్మావతి, ఎఒ నరసింహమూర్తి, రైతులు పాల్గొన్నారు.


అంగన్వాడీ కేంద్ర నూతన భవనానికి భూమిపూజ చేస్తున్న ఎంపిపి

అంగన్వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి -కోటబొమ్మాళి

అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగించుకోవాలని ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్‌పిటిసి దుబ్బ వెంకటరావు అన్నారు. మండలంలోని కురుడు పంచాయతీ యరకయ్యపేట గ్రామంలో శుక్రవారం నూతన అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కోతి చిన్నారావు, ఎంపిటిసి లోకనాథం, హేమసుందరరాజు, గోవింద్, రాము, భారతి శ్రీనివాస్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

బి.జి పుట్టుగలో అన్నదానం

కవిటి: మండలంలోని బిజిపుట్టుగలో సంతోషిమాతా ఉజ్జానలో భాగంగా శుక్రవారం అన్నదానం నిర్వహించారు. పూజా సామగ్రితో మహిళలు ర్యాలీగా సముద్ర తీరం వద్ద ఉజ్జాపన చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న మధుకేశ్వరరావు

వజ్రపుకొత్తూరు: నగరపల్లి పంచాయతీ పరిధిలోని కాశీనగర్ గ్రామంలో రూ.5 లక్షలు పంచాయతీ నిధులతో నిర్మించనున్న సామాజిక భవన నిర్మాణానికి పిఎసిఎస్ అధ్యక్షులు దువ్వాడ మధుకేశ్వరరావు, సర్పంచ్ దువ్వాడ పద్మావతి శుక్రవారం భూమి పూజచేశారు. వారు మాట్లాడుతూ మంత్రి సిదిరి అప్పలరాజు చొరవతో రానున్న రోజుల్లో పంచాయతీని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు బమ్మిడి మోహనరావు, మామిడి గోవిందరావు ధనలక్ష్మి రమణ, తారక్ రమేష్, తదిరులు పాల్గొన్నారు.

స్థానికులకే టిక్కెట్ ఇవ్వాలి


మాట్లాడుతున్న తులసివరప్రసాద్‌రావు

కొత్తూరు: పాతపట్నం నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే టిక్కెట్ స్థానికులకే ఇవ్వాలని వైసిపి నాయకులు లోతుగెడ్డ తులసివరప్రసాద్‌రావు కోరారు. శుక్రవారం ఆయనవ ఇలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో నీటి వనరులు, భూగర్భ వనరులు ఉన్నా, వాటిని సద్వినియోగం చేసుకోవడంలో స్థానికేతర ఎమ్మెల్యే విఫలమయ్యారని అన్నారు. పాతపట్నం డివిజన్ కేంద్రం కావాల్సి ఉందని, అటువంటి కృషిని ఎమ్మెల్యే రెడ్డి శాంతి చేయలేదన్నారు. సర్కిల్‌లో పోలీస్ స్టేషన్‌ను కొత్తూరులో రద్దు చేస్తే కనీసం పట్టించుకోలేదని వాపోయారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి మంజూరై పాలకొండ తరలిపోతే ఏమీ చేయలేదన్నారు. స్థానిక అభ్యర్థికి టిక్కెట్ కేటాయిస్తే వారి విజయానికి కృషి చేస్తామని తెలిపారు. ఆయనతో పాటు సవర రమేష్, కోయిలాపు సంజీవరావు, పి.వెంకటకృష్ణ, చల్లా ధర్మారావు, గోపి ఉన్నారు.

సమగ్ర భూ సర్వేపై చర్చ


మాట్లాడుతున్న సాయిరాజ్

ఇచ్ఛాపురం: సమగ్ర భూ సర్వేపై తహశీల్దార్ లావణ్యతో వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిరియా సాయిరాజ్ చర్చించారు. మండలలో ఏ విధంగా సర్వే జరుగుతుందో శుక్రవారం ఆమెను కలిసి తెలుసుకున్నారు. తేలుకుంచిలో జగనన్న ఇళ్ల కాలనీలో ప్రభుత్వ స్థలం లేకపోవడం వల్ల రత్తకన్న వద్ద ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సాయిరాజ్ సూచించారు. పాతాళ సిద్ధేశ్వర ఆలయం సరిహద్దు స్థల వివాదం పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ శ్యాంప్రసాద్‌రెడ్డి, దుక్క లోకేశ్వరరావు, పి.రాజ్యలక్ష్మి, తులసిదాస్‌రెడ్డి, బలివాడ ప్రకాష్ పట్నాయక్, తాడి ఆదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో 150 కుటుంబాలు చేరిక


వైసిపిలో చేరిన టిడిపి నాయకులు

టెక్కలి రూరల్: టెక్కలి మేజర్ పంచాయతీ కంద్రవీధిలో టిడిపి నుండి వైసిపిలోకి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 150 కుటుంబాలు చేరాయి. శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో జి.సుజాత, ఉప సర్పంచ్ జి.విశ్వశాంతి, దివ్వెల మాధురి, తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

పొందూరు: వికలాంగ సంక్షేమ సంఘం భవనంలో మాజీ సర్పంచ్ గంగిరెడ్ల సత్యనారాయణ వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. విజయనగరానికి చెందిన సంఘ సేవకుడు సౌజన్యంతో వికలాంగులకు వీటిని శుక్రవారం అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో రాజేశ్వరరావు, వెంకటేశ్వరరావు, జగన్, అప్పలనాయుడు, అప్పారావు, ప్రభాకరరావు, రాంబాబు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

భావితరాలకు మొక్కలే జీవనాధారం

పొందూరు: భవిష్యత్ తరాల వారికి మొక్కలే జీవనాధారమని, వాటిని సంరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని హెచ్‌ఎం లఖినాన హేమనాచార్యులు అన్నారు. మండలంలోని తాడివలస జెడ్‌పి ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏడో తరగతి విద్యార్థిని తమ్మినైన లాస్యప్రియ పుట్టిన రోజు సందర్భంగా 250 మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


మొక్క నాటుతున్న విద్యార్థిని లాస్యప్రియ



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

సహకార సంఘాలతో రైతుల అభివృద్ధి

ప్రజాశక్తి - సంతబొమ్మాళి

సహకార సంఘాల ద్వారా రైతుల అభివృద్ధి సాధ్యమని టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. సహకార సంఘ వారోత్సవాల్లో భాగంగా సంతబొమ్మాళి సహకార సంఘం చైర్మన్ కె.జగన్నాయకులు అధ్యక్షతన 69వ వార్షికోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాలు కేవలం రుణాలు ఇవ్వడమే కాకుండా ఇతర వ్యాపారాల ద్వారా ఆదాయాలు పెంచుకోవాలన్నారు. పిఎసిఎస్ చైర్మన్ కె.జగన్నాయకులు మాట్లాడుతూ ఈ సహకార సంఘంలో 127 గ్రామాలు, 39 రెవెన్యూ గ్రామాలు 20 ఆర్‌బికెలు ఉన్నాయన్నారు. 3,731 మంది రైతులకు రూ.13.66 కోట్ల రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. సహకార సంఘం ద్వారా రైతులకు ఎరువులు, విత్తనాలు సబ్సిడీపై అందించామన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి పాల వసంతరెడ్డి, ఎంపిపి ప్రతినిధి ఎం.అప్పారావు, పిఎసిఎస్ డైరెక్టర్ మార్పు నాగభూషణరావు, వైసిపి మండల కన్వీనర్ కె.సతీష్, వైస్ ఎంపిపి ప్రతినిధులు ఎన్.భీమారావు, రామకృష్ణ, సర్పంచ్ కె.లక్ష్మి, ఎంపిటిసి ప్రతినిధులు డి.వేణు, ఎస్.సోమేశ్వరరావు, డిసిసిబి మేనేజర్ డి.వి రమణ, సొసైటీ సిఇఒ మాధురి పాల్గొన్నారు.



లక్ష్యాలను చేరుకోవాలి

మెళియాపుట్టి: ఉపాధి హామీ పథకం పనుల లక్ష్యాలను చేరువయ్యేందుకు ఫీల్డ్ అసిస్టెంట్లు సిబ్బంది శ్రద్ధ చూపాలని ఎపిడి మురళీకష్ణ కోరారు. శుక్రవారం ఎన్‌ఆర్‌ఇజిఎస్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పథకం పనులపై అలసత్వం చూపితే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశాలకు హాజరుకాని వారికి మెమోలు జారీ చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ చంద్రకుమారి, ఎపిఒ తెంబూరు రవి, క్లస్టర్ టిఎపిఎస్.మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

పొందూరు: మండలంలోని బురిడికంచరాంకు చెందిన నిరుపేద చవిటిపల్లి నారాయణమ్మకు గ్రామానికి చెందిన సిహెచ్ఒ ఉషారాణి నిత్యావసర సరుకులను అందజేశారు. నిత్యవసర సరుకులను తెచ్చుకోలేని స్థితిలో ఉన్న ఆమెకు రూ.2వేలు ఆర్థిక సాయంతో పాటు నెలరోజులకు సరిపడా సరుకులను అందజేశారు. అందుకు ఆమె కృతజ్ఞతలను తెలిపారు. కార్యక్రమంలో గ్రామ యువకులు వెంకటరమణ, అసిరినాయుడు, కామేశ్వరరావు, లక్ష్మున్నాయుడు, చందు, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలికి సరుకులు అందజేస్తున్న ఉషారాణి



పొందూరు: బహుమతి అందజేస్తున్న శ్రీరామ్మూర్తి



ఆమదాలవలసలో..



పలాసలో..

చెకుముకిలో సత్తా చాటిన విద్యార్థులు

ప్రజాశక్తి - కోటబొమ్మాళి

స్థానిక జెడ్‌పి బాలుర పాఠశాలలో శుక్రవారం జరిగిన చెకుముకి సైన్స్ మండల స్థాయి టాలెంట్ టెస్టులో కురుడు జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రదమ స్థానం, కోటబొమ్మాళి జెడ్‌పి బాలుర పాఠశాలకు చెందిన విద్యార్థులు ద్వితీయ స్థానంలో గెలుపొందారని జెవివి జిల్లా కార్యదర్శి సామ సంజీవరావు అన్నారు. ఈ పరీక్షలు స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పైడి పోలినాయులు ఆధ్వర్యంలో నిర్వహించామని ఇందులో కురుడు పాఠశాలకు చెందిన మేడిబోయిన చంద్రదీపిక 10వ తరగతి, బొర్ర గీతిక 9వ తరగతి, కొర్రాయి యశ్వంత్ 8వ తరగతికి చెందిన వీరు ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించగా, కోటబొమ్మాళి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన కె.రోహిత్‌రెడ్డి 10వ తరగతి, జి.నిఖిత్‌భరద్వాజ్ 9వ తరగతి, పి.నిఖిత 8వ తరగతికి చెందిన వారు ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. వీరు డిసెంబర్ 9, 10వ తేదీల్లో శ్రీకాకుళంలో జరిగే జిల్లా స్థాయి టాలెంట్ టెస్టులో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు పిలక ధనుంజకుమార్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌పై మక్కువ పెంచుకోవాలి

జలుమూరు: నేటి సమాజంలో మూఢ నమ్మకాలను, సాంఘిక దురాచారాలను విడనాడి సైన్స్ పట్ల మక్కువ పెంచుకొని దైనందిన జీవితంలో ఉపయోగపడేలా సైన్సును గుర్తించాలని మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు అన్నారు. మండల కేంద్రంలోని బాలికోన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ఈ ప్రతిభ పరీక్షలో మండలంలోని ఎనిమిది టీంలు పాల్గొనగా కరవంజలోని ఎపి మోడల్ స్కూల్ టీం మొదటి స్థానంలో, ద్వితీయ స్థానంలో పెద్దదూగం జడ్పీహెచ్‌ఎస్ టీం నిలిచాయి. వీరికి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వైకుంఠరావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సిఆర్‌పి వైకుంఠరావు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం: జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు విద్యార్థులు ఎంపికైనట్లు మండల కన్వీనరు కె.గోపి, ఐ.వాణ ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు మీడియం కోష్టకు చెందిన శ్రీ నారాయణ స్కూల్ విద్యార్థులు రాజ్‌కుమార్; రుసిత, హరి, ఇంగ్లీష్ మీడియం నుంచి రణస్థలం జెడ్‌పి ఉన్నత పాఠశాలల విద్యార్థులు వివేకవర్ధన్, పూజిత, సౌఘంధిక ఎంపికైనట్లు పేర్కొన్నారు. మండల స్థాయి పోటీల్లో వీరు రాణించడంతో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

శాస్త్రీయ విజ్ఞానం అవసరం

టెక్కలి: విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ దృక్పథం అవసరమని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర విద్యావిభాగ కన్వీనర్ మల్లారెడ్డి పద్మనాభరావు అన్నారు. జెవివి ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముఖి మండలస్థాయి పరీక్ష శనివారం స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సైన్స్‌పై అవగాహన ఆవసరమని అన్నారు. మండలస్థాయిలో నిర్వహించిన ఈ పరీక్షలో 24 పాఠశాలల నుంచి 72 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన వారు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విజేత విద్యార్దులకు మండల విద్యాశాఖాధికారి దాసరి నాగభూషణం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జనార్ధనరావు చేతుల మీదుగా సైన్స్ సాహిత్యం, ప్రశంసాపత్రాలు అందించారు. కార్యక్రమంలో మండల ప్రదానకార్యదర్శి ఉర్జాన దుర్గా ప్రసాద్, బోడ్డేపల్లి పాపారావు, జిల్లా అధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు, పాలవలస ధర్మారావు, తమ్మినేని వైకుంఠరావు, బమ్మిడి ఆరుణకుమార్, వై. వెంకటరావు, సుబాష్ సష్మాల్, తదితరులు పాల్గొన్నారు.

జి సిగడాం: స్థానిక జెడ్‌పి హైస్కూల్‌లో నిర్వహించిన చెకుముకి పరీక్షలో ఎపి మోడల్ స్కూల్‌కు చెందిన సాయి, ఝాన్సి, స్మాలన్‌రాజు, ఇందిర ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. వీరు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శామ్యూల్ లంక తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

సంతబొమ్మాళి: మండల స్థాయి చెకుముకి పోటీలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జట్టు సూరశెట్టి ఉషశ్రీ, పొందల భాగ్యశ్రీ, మాస భక్తుల సాయి సృజన ప్రథమ స్థానంలో నిలిచారు. వీరిని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బరాటం కామరాజు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, కుప్పిలి కామేశ్వరరావు పాల్గొన్నారు

ఆమదాలవలస: జెవివి ఆధ్వర్యాన నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో తోగరాం, అక్కులపేట, దూసిపేట జెడ్‌పి హైస్కూల్స్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నాయి. మున్సిపాలిటీ స్థాయిలో ఎస్‌విఎస్ హైస్కూల్, లక్ష్మీనగర్ మున్సిపల్ హైస్కూల్, ఎస్‌విఎస్-2 వరుస మూడు స్థానాల్లో నిలిచాయి. ఎంపిడిఒ రేణుక, విశ్రాంత రీజనల్ డైరెక్టర్ పాత్రుని పాపారావు, ప్రొఫెసర్ చింతాడ రవికుమార్ మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక నైపుణ్యాలను అలవర్చుకొని విద్యార్థులు నూతన పరిశోధనలు జరపాలని అన్నారు. కార్యక్రమంలో జెవివి జిల్లా ఉపాధ్యక్షులు బి.జనార్ధన్‌రావు, మోహన్‌రావు, కామరాజు, తదితరులు పాల్గొన్నారు.

పొందూరు: పిల్లలవలస జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఎస్.కాసులబాబు ఆధ్వర్యాన శుక్రవారం మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్టును విద్యార్థులకు నిర్వహించారు. మండల స్థాయిలో ఎపి మోడల్ స్కూల్, తాడివలస జెడ్‌పిహెచ్‌ఎస్, పిల్లలవలస జెడ్‌పిహెచ్‌ఎస్ వరు స్థానాల్లో నిలిచాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రామ పెద్ద బుడుమూరు శ్రీరామమూర్తి బహుమతులను అందజేశారు.



ఇచ్ఛాపురం: డిబేట్‌లో పాల్గొన్న విద్యార్థిని



టెక్కలి: చిత్రలేఖనం పోటీలో విద్యార్థులు



రణస్థలంలో..



జలుమూరు: బహుమతిని అందిస్తున్న ఎంఇఒ



సంతబొమ్మాళి: బహుమతి అందిస్తున్న కామరాజు

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

నందిగాం: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని సర్పంచ్ పినకాన జోగారావు అన్నారు. రాంపురం పంచాయతీ జైపురం గిరిజన ఆశ్రమ పాఠశాలలో జన జాతీయ గౌరవ దివస్ - 2022లో భాగంగా 'ట్రైబల్ ఫ్రైడ్ డే" సందర్భంగా శుక్రవారం పాఠశాలలో స్వచ్ఛ తా కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల తరగతి గదులు, ఆవరణ, ఆట స్థలం, విద్యార్థులు నివాసం ఉండే స్థలం, బాత్‌రూములు, టాయిలెట్స్ శుభ్రం చేయించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



పరిసరాలను శుభ్రం చేస్తున్న ఉపాధ్యాయులు

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి

పలాస: ప్లాస్టిక్ వాడకం తగ్గించుకోవాలని, అందుకు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పలాస జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాడ వెంకటమోహన్, అంబేద్కర్ విశ్వవిద్యాలయ ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త డాక్టర్ అనురాధ అన్నారు. పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) యూనిట్-3 వాలంటీర్లు ప్లాస్టిక్ రహిత సమాజ ఆవిష్కరణలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాశాల, క్రీడా మైదానంలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సేవాభావం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో యూనిట్-3 ప్రోగ్రాం అధికారి కొండల మధుబాబు, ఎన్‌ఎస్-ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరిస్తున్న విద్యార్థులు